IndiaFirst
LIFE INSURANCE

**Publication: Sakshi** **Date: Monday, 22nd December, 2014**

**Edition: Visakhapatnam**

# ముగిసిన హ్యాపీ ఇండియా పరీక్షలు

సీతమ్మధార : ఆంధ్రాబ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాలో అనుసంధానమైన ఇండియా ఫస్ట్ ఇన్సూరెన్స్ నిర్వహిస్తున్న పరీక్షలు ఆదివారం ముగిశాయి. సీతమ్మధార ఆంధ్రాబ్యాంకు ఆవరణలో రెండు రోజుల పాటు జరిగిన ఈ పరీక్షల్లో వివిధ పాఠశాలల నుంచి విద్యార్థుల గ్రూపులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచాయి. విద్యార్థుల్లో ఆలోచన శక్తి దేశ ప్రగతికి ఏ మేరకు ఉపయోగపడుతుందో అనే అంశంపై ఈ పోటీని నిర్వహించామని ఇండియా ఫస్ట్ ఆంధ్రాబ్యాంకు రూర్బ జోన్ ఇన్‌చార్జి వెంకట రామయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 500 స్కూళ్లకు తాము ఆహ్వానం పలుకగా అందులో 4000 గ్రూపులు ఒక్కో గ్రూపునకు 4 వంతున విద్యార్థులు తమ ఆలోచనలు తెలియజేశారన్నారు. ఇందులో దేశవ్యాప్తంగా 500 గ్రూపులు ఎంపిక కాగా, విశాఖ నుంచి 76 గ్రూపులు ఎంపికయ్యాయన్నారు. దేశ వ్యాప్తంగా ఎంపికయిన 500 గ్రూపుల్లో 25 గ్రూపులను విజేతలుగా ప్రకటించి ఆయా స్కూళ్లకు సమాచారం తెలియజేస్తామన్నారు. సోమవారం విజేతల వివరాలను ఆయా స్కూళ్లకు తెలుపుతామన్నారు. పరీక్షలను ఆంధ్రాబ్యాంకు జోనల్ మేనేజర్ లలిత ప్రసాద్ ప్రారంభించగా, ఏజీఎంలు రవిరమణ, కమలాకరరావు, బుల్లయ్యకళాశాల ప్రొఫెసర్‌లు మాలతి, స్వర్ణలతలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.